
# అక్క

మురారి సుబ్బారావు



'అక్క' నాకన్నా ఆరేళ్ళు ముందు పుట్టి దాని జీవితం ఇలా ముక్కలవడం కళ్ళారా చూస్తూ చేతకాని వాడిలా గడపాల్సిన దుర్భరస్థితి, నాతోపాటు పంచుకున్న అక్క, మాణిక్యం. అదినిజంగా మాణిక్యమే.

'మాణిక్యం'అక్క నోరారా 'తమ్ముడూ' అని పిలిచేది, పిలవ గలిగేది నన్నొక్కడ్నే! మిగతా వాళ్ళెవ్వరూ ఆ వరుసకు సరిపోరు. కాదు కాదు అలా పిలవడం వాళ్ళకవమానం.

అక్క మంచి చెడ్డలు చూడవలసిన వాడ్ని దానికేకష్టమొచ్చినా రక్తసంబంధం వున్న వాడిగా ఓదార్చవలసిన వాడ్ని నేనే. కానీ ఇలా రక్తం చల్లబడినట్లు ఏమీ చేత గాక విస్సహాయింగా నిలబడమని భగవంతుడు నా నుదుట రాసిన రాతలు .. భగవాన్... అవి రాతలు కావు రంపపు కోతలు.

అక్క మెళ్ళో తాళికట్టేడు బావ. అది తాళి కాదు పాశం... యమపాశం... అక్క ఎందుకిలా రోజు రోజుకీ పతనం అయిపోతోందో నాకర్థం గాదు.


అమ్మ మంచిది. చాలా మంచిది. అందుకే అయ్య అమ్మనొదిలేశాడు. అందుకు కారణం ఇప్పటికీ నాకు తెలీదు. అమ్మకి నేను పుట్టక ముందు ఇద్దరు అక్కలు నా తరువాత ఓ తమ్ముడు పుట్టేక అయ్య అమ్మనొదిలేసినా అమ్మ మమ్మల్ని చంపి తను చచ్చిపోలెదు. తను చచ్చేలా చాకిరీ చేసి మేం చావకుండా కాపాడింది.

అక్క లిద్దరూ పుష్పవతులయ్యారు. అప్పటికి అదేంటో నాకు తెలీదు. ఎవరెవరో మగాళ్ళు మా యింటి కొచ్చేవారు. ఏవేవో మాట్లాడేవారు ఏవీ అర్థమయ్యేవి కావు. ఒక్క పెద్దక్క పేరు తప్ప. వాళ్ళంతా వచ్చినప్పుడల్లా అమ్మ ఏడ్చేది. అక్క లిద్దరూ బిక్కచచ్చి పోయేవారు. చివరకు అమ్మ వాళ్ళడిగిన దానికి ఒప్పుకుందిట. వెయ్యి రూపాయిలు అమ్మకిచ్చివెళ్ళిపోయారు వాళ్ళు. 'రేపు నీకు కన్నెరికమే' అని అమ్మ అక్కతో చెప్పి బాధ పడినప్పుడు అర్థంగాక పోయినా నాకూ ఏడుపొచ్చింది. మర్నాడు

పెద్దక్క ఇంట్లో కనపళ్ళేదు. పెద్దక్కతో బాటే వాళిచ్చిన వెయ్యి రూపాయిలు అగ పళ్ళేదు. అక్క ఎక్కడి కెళ్ళిందో నాకు తెలీదు. అమ్మ ఏబోదిబోమంది. ఆ పైన ఏం జరిగిందో ఏమో చిన్నక్కని... అదే...

## అక్క

మాణిక్యం అక్కని బసవయ్యకు సంవత్సరం పాటు ఉంచుకుందుకు ఇచ్చేసింది. బసవయ్యిచ్చిన వెయ్యి రూపాయిలు ఇదివరకు ఇచ్చినవాళ్ళ కిచ్చేసింది అప్పటికి నేను ఆరో క్లాసులో కొచ్చేను. అదే చివరి క్లాసు. ఇంతవరకూ ఎప్పుడూ బడికి వెళ లేదు.



ఎలక్ట్రానిక్ వాచీలు
ఖచ్చితమైన సమయం
తేదీ, నెల, అలారం మోడల్సు
రు. 410 నుండి
సేల్సు & సర్వీసు :
సోనో విజన్
ఏలూరు రోడ్, విజయవాడ 2.
SUVARNA

మీ అందరి అభిమానాన్ని చూరగొన్న...
వాసిరెడ్డి సీతాదేవి...
సి. ఆనందారామం..
పరిమళా సోమేశ్వర్...
యద్దనపూడి-
సులోచనారాణి...
మాదిరెడ్డి సులోచన...
ఎన్. ఆర్. నంది...
ఆదివిష్ణు...
మొదలగు
ప్రముఖుల రచనలతో..
ఆఫ్‌సెట్ ముఖచిత్రంతో..
1/4 డెమ్మీ సైజులో... 52 పేజీలతో...
సరికొత్త పంథాలో వస్తోంది!
వెల: 0-75 పైసలు.
జ్యోతి వారపత్రిక
జ్యోతి వారపత్రిక
P.B.No. 387, చెట్లబజార్, గవర్నర్‌పేట, విజయవాడ-2.
ఫోన్: 76770, ఎక్స్‌టెన్షన్-2.
DIMPLE

నేను చదువుకోపోతే పోయె. అక్క జీవితాన్ని చదివాను అది ఎటువంటి అగ్నిగోళాల మధ్య వుందో నాకు తెలుసు... ప్చ్... ఎంత తెలిసినా నేను చేయగలిగింది ఏమీ లేదు. బావ నరకాసురుడు. అక్కతో నేను మాట్లాడగా చూస్తే ముందు దాన్ని చంపేస్తాడు. దాన్ని బాగుచెయ్యాలనుకున్నప్పుడు, అక్కతో మాట్లాడి బావ చేతిలో కీలుబొమ్మను చెయ్యదా? అమ్మో అక్క చచ్చిపోదూ?

ఇలా ఎందుకు జరుగుతోందసలు అక్క దగ్గరికి రాత్రిళ్ళు ఎవరెవరో వస్తారు. వాళ్ళకు పెళ్ళాలుండగా అక్క దగ్గరకెందుకు రావడం. పైగా బావ వెంట తీసుకు వస్తాడు వాళని. వచ్చిన ప్రతి వాడితో అక్క నవ్వుతూ సరదాగా మాట్లాడుతుంది అది నా కిష్టం వుండదు. అక్క బావతో తప్ప ఎవ్వరితో మాట్లాడ కూడదు. ఆయినా మాట్లాడుతుంది. అక్కకున్న అందమే ఇందుకు కారణమా... ఛీ.. బావ కసలు బుద్ధి లేదు.

"నువ్వు చేసేది లంజతనమైనా అది గౌరవమైన పనే తప్పేం లేదు. మొఖం ముడుచుకుర్చోక ఎళ్ళి ఆడి పక్కలో తొంగో" తప్పతాగి బావ పేలుతున్న మాటలు కిళ్ళీకొట్లో కూర్చున్న నాకు వినిపిస్తూనే వున్నాయి. సోడా తాగడానికొచ్చినోళ్ళు, సిగరెట్లు కొనేవోళ్ళు ఆ మాట విని అక్కమీద, అక్క చేసే పని గురించి, అక్క అందంగురించి అసహ్యంగా చెప్పుకుంటున్నారు. అక్క చేసేపని మంచిది కాకపోవచ్చు. అయినా ఆ తిట్లన్నీ అక్కకేనా పరిమితం.

ఆ మాటలు వినలేక అక్కణ్ణుంచి బయట పడ్డాను, ఐదు పైసల బీడీలు కొనుక్కుని. నోట్లో బీడీ చివర ఎర్రని అగ్ని నా గుండెలా మండి పోతోంది. అక్క మంటల బతుకు ముందు ఇదేవంత పెద్ద మంటకాదని నిశ్చయించుకుని పడుకున్నాను.

మాణిక్యం అక్కని బసవయ్య ఆరేడు నెల్లబాటుంచు కున్నాడు. బసవయ్య అక్కని రోజూ తిట్టేవాట్ట. గొడ్డుని బాదినట్టు బాదేవాట్ట. ఆరేడు నెల్లుంచు

తున్నాక బావ బసవయ్యకి ఏడొందలిచ్చి అక్కను తెచ్చుకున్నాడు. అక్కని పెళ్ళి చేసుకున్నాడు. బావ బలంగా వుండి ఎప్పుడూ ఎర్రరంగు లుంగీపైన కాకీచొక్కా వేసుకొని మెడమీంచి ఆకుపచ్చరంగు తువ్వాలు దించుకొని జరదా కిళీ నములూ, బావ నడుస్తుంటే రౌడీల్ని తన్నడానికి ఎస్పీవోడు మారువేషం వేసుకున్నట్టుండేవాడు బావ వున్నాడు కాబట్టి అక్క ఇక సుఖపడుతుం దనుకున్నాను వాడూ బసవయ్యలాంటివాడె అయ్యాడు.

మాణిక్యం అక్కా నేనూ అప్పుడప్పుడు రామన్న ఒటేలకాడున్న బావి దగ్గర కలుసుకొనే వాళ్ళం. కష్టం, సుఖం మాటాడుకొనేవాళ్ళం. అక్క ఓసారంది. "బసవయ్య నయంరా. ఆ డొక్కడూ ఏమైనా చేసుకొనేవాడు మీ బావ కిరాత కుడు. రోజూ ఎవరెవర్నో తీసుకువస్తాడు. అళ్ళతోటి వుండమంటాడు ఇసిగిపోతు న్నానా ఈ బతుకుతోటి. క్షణం సుఖం నేదు, నా దగ్గిర కొచ్చేవాళ కిస్తానుగాని."

ఇలాగే అక్క ఎప్పో చెప్పేది. నా చెయ్యి చేతిలోకి తీసుకొని మృదువుగా నిమురుతూ కష్టం, సుఖం చెప్పుకుంటూ వుంటే దేవత మాటాడతున్నట్టుండేది. ఆ బావి దగ్గరే ఎప్పుడూ కలుసుకొనేవాళం. ఇంకె వ్వరూ రారక్కడికి. ఆ బావిలో నీళ్ళు తాగ డానికి పనికిరావు. అక్కని నేనన్న ఎవరూ అక్కా అన్నట్టే ఆ బావిని ఎవరూ బావి అనరు. నేననేవోణ్ణి "అక్కా నువ్వు విబ్బ రంగా విప్పి కట్టాలు పడింది సెప్ప కొంటున్నావ్. కాని నాకేటనిపిస్తుందొ తెలుసా. నిన్ను సంతోష పెట్నేపోయినందుకు ఈ బావిలో దూకి సావాలనుంది. నన్ను సెమించక్కా. ఏపీ చేతకాని గుండె ధైర్యం లేని ఎదవని."

"ఛ అలాగనకురా తమ్ముడూ. నువ్వనే వోడి ఒకడున్నాడనే నేనింకా బతికున్నాన్రా. కమ్మగా కబుర్లు సెప్పు. అంతే చాలు."

"అక్కా ఇయాల సినిమాకెల్దాం ఇద్దరం. మేట్నీ టయానికి హాలుకాడ కొచ్చెయ్ టిక్కట్లు తీసుంచుతాను."

ఆరోజు, సినిమా కెళ్ళిన రోజు నేను మరచిపోలేను. సగం సినిమా అయింది. ఇంతలో గేటుకాడ బావ అక్క పేరు పెట్టి పిలుస్తూ బూతులు తిడతున్నాడు. బయటి కెళ్తున్న అక్కతోబాటు నేనూ వెళ్ళాను. "అల్లొచ్చారు. నువ్విక్కడ కూకుంటే ఎట్టా. సినిమాలు మన కడుపుల్నింపు లాయూ" అంటూ బావ అక్కని తలమీద మొత్తాడు. నా ప్రాణం చివ్వుమంది.

"ఎందుకు బావా అలా కొడతావ్" అన్నాను.

బావ నా మీదకి గయ్యిన లేచాడు. "ఎవడ్రా నీకు బావ. ఎవర్తిరా నీకు అక్క. ఈ పెపంచకంలో నీ అక్కలాంటోళ్ళకి తమ్ముళ్ళు లేరు దాన్ని మళ్ళీ 'అక్క' అని పిలిచావంటే బొమికలిరగబొడుస్తాను ...కొడకా..."

ఇది జరిగేక అక్కని కలుసుకొని చాలా రోజులైంది. అదెంత కష్టపడతాందో అర్థం చేసుకోగలను. కాని నేనేం చేసేది ద్యాపాత నా చేతిలో లేదుగా మార్చడానికి.

ఇవాళ కూడా అక్కను కలుసుకోలేదు. ఏం జరిగిందో మరి. బావ అక్కని తిడు తున్నాడు. ఆ తిట్లు వినలేక ఇలా బయ ల్దేరాను. అరే .. అప్పుడె బస్టాండుకాడి కొచ్చేసానే... పదయినట్టుంది. లాస్టు బస్ వస్తుంది అక్కకి రామన్న హోటల్కాడ టీ తెప్పియ్యాలి. ఏమైనా బేరం దొరికితే బాగుణ్ణు.

"ఏయ్ అబ్బాయ్! ఈ సంచీ పట్టు కొస్తావా" బస్సు దిగిన ఒకామె అడిగింది.

"ఏరువుల బసవయ్య గారింటికి ఎల్లాల. ఈ సంచి తీసకరా. ఓ పావలా ఇస్తాను" నా మాట వినేలోపుగానే అర్ధరేసి నడక సాగించింది.

నా ముందు నడుస్తున్న ఆమె వు చూసాను. కొద్దిగా లావుగా వుంది. ఖరీదైన చీర కట్టింది. చేతికి బంగారు గాజులున్నట్టున్నాయ్. హాటి చప్పుడు అదో రకంగా వుంది.

"నీ పేరేమిట్రా" ఆమె అడిగింది. చెప్పాను.

"బసవయ్యగారిల్లు నీకు తెలుసా మువ్వ సానాన్ను మోసేవాడివిగా."

"తెలుసండి."

"ఆ యింట్లో మాణిక్యం అనే అమ్మాయుండాలి తెలుసా."

"ఆయ్ తెలుసండి. ఇంతకీ తమరెవ రండీ."

"మాణిక్యం నా చెల్లాలు."


ఆ మాట నాకు కొండంత బలాన్ని చ్చింది. ఆమెతో సమానంగా నడుస్తూ ఆమె మొహంలోకి చూసాను. సందేహం లేదు. పెద్దక్కలాగే వుంది.

"మీ పేరు అమ్మాజిగారు కదండీ" అన్నాను సందేహంగా.

"అవును ఏం" ఆశ్చర్యంగా చూసింది.

"అమ్మాజీ అక్కా, నేను నీ తమ్ముణ్ణి మాణిక్యం అక్క తరువాతోణ్ణి. గుర్తు వట్లేదా" అంటూ ఆమాకే చెప్పేను.

"ఒరే నువ్వట్రా" అంటూ నా చేతి లోని సంచీ లాగేసుకొని నా భుజం మీద



దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు)లిమిటెడ్
మదరాసు 17.



ఇంకా పొడుగు ఎదగండి
2"—8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో ఏ క్కువ పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు విల్లరకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి ఎంతమాత్రం లేదు. వివరములు హిందిలోగాని, తెలుగులోగాని ఉచితం.
TOTAL HEALTH (P.M.)
KINGSWAY DELHI 110009.



లఘు పరిశ్రమలపై
వివరణాత్మక రహస్య సూచిక
దీని సహాయంతో మీ యిష్టమైన పరిశ్రమను చిన్న పెట్టుబడితో స్థాపించి అభివృద్ధి పర్చి నెలకు రు. 1000 వరకు సులభంగా అర్జించవచ్చును. ధర రు. 20/- పోస్టేజి రు. 5/- లేదా రు. 24 లు M.O. చేయండి.
NEW LIGHT
INDL Book House (3)
New Delhi-62







## అక్క

చెయ్యేసి ఆప్యాయంగా నిమురుతూ ఏవేవో అడిగింది. మాణిక్యం అక్క గురించి అన్నీ చెప్పేసి బావలాంటి దగుల్బాజీ నించి అక్కను కాపాడమని చెప్పెయ్యాలనుకున్నాను. కాని అక్క మాణిక్యం అక్క గురించి ఇందాకటి మాదిరిగా ఏమీ అడగనే లేదు. "సరే రేపు చెబుదామని" ఊరుకున్నాను.

*　*　*

తెల్లారి లేస్తూనే బసవయ్యింటికెళ్ళేను. కానీ అక్కడ అమ్మాజి అక్క లేదు. బావ వచ్చి ఎక్కడికో తీసుకెళ్ళేడంట. 'బావతో పెద్దక్కకు స్నేహం ఏమిటి. ఆ విదవే దొరికాడా దీనిసన్ను చెయ్యడానికి.'

రామన్న ఒటేలు దగ్గర అడిగాను మా బావ కనపడ్డాడాని. జేబులో పొత్తుగా రూపాయి కాగితాలు పెట్టుకొని సారాకొట్టు కెళ్తుంటే చూసానని రామన్న చెప్పేడు. ఇంతలో 'ఒరే తమ్ముడు' అని అక్క కేకేసింది. పక్కకు తిరిగి చూసాను. మాణిక్యం అక్క. చాలా నీరసంగా, దిగులుగా మాటాడిస్తే ఏడుపొచ్చేలా వుంది.

"నేనింక నీకు కనిపించన్నా."

"అదేం?" అన్నాను ఇంకేమనాలో తోచక.

"నా వన్ను పదిహేనొందలికి అమ్మేశాడా. ఈ ఊరు కన్నా పెద్దూరు పోతున్నాను."

> **గమనిక**
>
> పాఠకులు పద్య వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా? అంటారు. కనుక 'వంటలు' పంపే వారు ఓ సారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని సాధ్యమైనంత క్లుప్తంగా వ్రాయమని మనవి.　　సం.

పెదక్కతో చెప్పి మాణిక్యం అక్కని బాగుచేద్దామనుకునే లోగనే ఇంత పన్నరిగి పోయింది. నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"అయితే బావ బాధ తప్పిందన్నమాట" అన్నాను.

"ఆ ... గాడు కొట్టకపోయినా అది కొడతాది" అంది అక్క.

"అదెవరు?" అన్నాను ఏదో అనుమానం రాగానే.

"ఇంకెవరు అమ్మాజి అక్క."

"అంటే పెద్దక్క కూడా నాలాంటి దేనా."

"ఒకప్పుడు నా లాంటిదే. ఇప్పుడు బావ లాగ నాలాటోలందర్ని కొంటోంది."

ఆపైన అక్క ఏమంటోందో కూడా వినపడ్లేదు. హోటల్ వెనకాల వున్న బావి "రా...రా" అని పిలుస్తుంటే పరిగెడుతున్నాను.

